# దివ్యాంగుల 2016 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## ఆర్ పి ఐ(ఎ) రిపబ్లికేన్ పార్టీ ఆఫ్ ఇండియా

### అత్వాల తెలంగాణ మహిళా ఇంచార్జి రోజా రాణి...



ప్రజావినికిడి,(హైదరాబాద్):
దివ్యాంగుల 2016 హక్కుల చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని ఆర్ పి ఐ(ఎ) రిపబ్లికేన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్వాల తెలంగాణ మహిళా ఇంచార్జి రోజా రాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చోట నిత్యం దివ్యాంగుల హక్కుల ఉల్లంగనలు జరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వయిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆమె కొనియాడారు. అన్ని శాఖల్లో దివ్యాంగులకు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాలను 5శాతం వెంటనే భర్తీ చేయాలని అన్నారు. దివ్యాంగుల ఉపాధి కోసం 10 లక్షల వరకు ఎలాంటి బ్యాంకు షరతులు లేకుండా దివ్యాంగులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. చాలా సంవత్సరాలుగా దివ్యాంగుల సదనాల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత కల్పించి ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. దివ్యాంగుల చట్టం పై దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకుఉన్నత అధికారులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని చెప్పారు. కొంతమంది అధికారులు దివ్యాంగుల చట్టంపై అవగాహన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోజా రాణి ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో రాష్ట్ర మంత్రివర్గాన్ని రాష్ట్ర సభ్యులను ప్రతి ఒక్కరిని కలిసి వారి సమస్యలను వివరిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని దివ్యాంగులు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా మీడియా ముఖంగా రోజా రాణి ప్రభుత్వాన్ని కోరారు.

# డాక్టర్ పిసి ఆదిత్య కు

## నెల్సన్ మండేలా ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు..






**ప్రజావినికిడి,(హైదరాబాద్):** సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు నెల్సన్ మండేలా స్మారక పురస్కారం నిత్య ప్రయోగశీలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు మరో అరుదైన పురస్కారం దక్కింది ప్రముఖ త్యాగశీలి ప్రపంచ స్థాయిలో కీర్తిని గడిచిన నెల్సన్ మండేలాను తెలియని వారు ఉండరు. దక్షిణాఫ్రికా ప్రజల స్వేచ్ఛ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా వ్యక్తి పలు విశిష్ట వ్యక్తులకు అందించే పురస్కారాల్లో భాగంగా తెలుగు సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు నెల్సన్ మండేలా ఇంటర్నేషనల్ ఎక్సెన్స్ అవార్డు 20 25 ని గ్లోబల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ అవార్డును పంపిస్తూ అభినందనలు తెలియజేశారు. డాక్టర్ పిసి ఆదిత్య తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎందరో నూతన నటీనటులను సాంకేతిక నిపుణులను సినీ రంగానికి పరిచయం చేశారు. అలాగే ఎన్నో సందేశాత్మక సామాజిక సమస్యలపై సినిమాలు లఘు చిత్రాలు రూపొందించారు. ఆదిత్య తనదైన ముద్రతో సినీ రంగంలో రాణిస్తూ ఇంకా అవిశ్రాంత ప్రయాణం చేస్తూనే ఉన్నారు. ఈ సేవలను గుర్తించిన గ్లోబల్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ వారు ఆదిత్య కు నెల్సన్ మండేలా స్మారక పురస్కారం అందజేశారు. తాను గతంలో మార్ష్ దేశం పర్యటించినప్పుడు అక్కడ ఉన్నటువంటి నెల్సన్ మండేలా గృహాన్ని దర్శించి పరవశించిపోయానని, ఈనాడు అవార్డు రూపంలో నిరసన మండేలా మా ఇంటికి వచ్చారు అదే నాకు ఆనందం. ఈ అవార్డు నాకు మరింత సమాజ సేవకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా పిసి ఆదిత్యను వారి అభిమానులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు.

